శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

# జగన్ సకో పాలనతో రాష్ట్రం నాశనం

## నూరు రోజులు.. ఆనందం వ్యక్తం చేస్తున్న ప్రజలు



**నెల్లూరు, సెప్టెంబర్ 22, ప్రభాత వార్త– వైద్యం** జగన్‌మోహన్‌రెడ్డి చేసిన పిల్ల చేష్టలతో సైకో పాలనతో రాష్ట్రం సర్వనాశనం అయిపోయిందని ఆర్థికంగా చితికి పోయిందని కూటమి రాష్ట్ర పుర పాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ ధ్వజమెత్తారు. ఆదివారం నగరంలోని 40వ డివిజన్‌లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో నారాయణ ఎంపీ వేమిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్ అజీజ్‌లతో కలిసి ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమ కరపత్రాలను పంచుతూ వారు పర్యటించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ సుపరిపాలనకు ప్రజలు చూపిస్తున్న ఆదరణ ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇది మంచి ప్రభుత్వం అనే ఓ కార్యక్రమాన్ని చేపట్టి వంద రోజుల పాలనలో ప్రభుత్వం ఏమి చేసిందో ప్రజలకు వివరిస్తుంటే వారి ఆనందానికి హద్దుల్లేకుండా పోతున్నాయని హర్షం వ్యక్తం చేశారు. పెన్షన్ల విషయంలో చెప్పిన మాట ప్రకారం రూ.3వేల నుంచి రూ.4వేలకు చేశారని, దివ్యాంగులకు రూ.6వేలు ఇస్తున్నామన్నారు. గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా కూటమి ప్రభుత్వం పెన్షన్ల విషయంలో చాలా మేలు చేసిందని ప్రజలు ఆనందంగా ఉన్నారని చెప్పారు. అలాగే ఎప్పటి నుంచో ఎదురు చూస్తున్న వారి కోంస డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి 16437 మందికి ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. అదే విధంగా గత ప్రభుత్వం బకాయిలు పెట్టిన రూ.1674 కోట్లు నిధులను రైతులకు ఇవ్వడం జరిగిందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులను గత ప్రభుత్వం దుర్వినియోగం చేసి అభివృద్ధిని మరచిపోతే కూటమి ప్రభుత్వం రాగానే రూ.1452 కోట్లు పంచాయతీలకు, మున్సిపాలిటీలకు నిధులు ఇచ్చి అభివృద్ధి, సంక్షేమాన్ని పరుగులు తీయిస్తున్నామన్నారు. మరో నాలుగు నెలల్లో కేంద్ర ప్రభుత్వం నుంచి మరికొంత మ్యాచింగ్ ఫండ్ వస్తుందని చెప్పారు. దీంతో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు ఎంతో సంతోషంగా ఉన్నారని తెలియజేశారు. పేదవాడు 5 రూపాయలకే కడుపు నిండా భోజనం చేసి అన్న క్యాంటీన్లను మూయించి పేదల నోటికాడ కూడు తీయించిన శాపమే కొట్టి జగన్‌కు 11 సీట్లకే పరిమితమయ్యారని ఎద్దేవ చేశారు. అలాంటి కూటమి ప్రభుత్వం రాగానే పేదలను దృష్టిలో పెట్టుకుని చెప్పిన మాట ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా అన్న క్యాంటీన్లను రీఓపెన్ చేశామని తెలియజేశారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశామని చెప్పారు. విజయవాడ నగరంలో గత 200 సంవత్సరాల్లో ఎప్పుడు లేనంతగా వరదలు రావడంతో నష్టం చేకూరుందన్నారు. పరిమితికి మించి బుమేరుకు వరద నీరు రావడంతో మూడు చోట్ల గండి పడడంతో తీవ్ర నష్టం వాటిల్లిందని తెలిపారు. అయితే ఎక్కడ కూడా వెనుకడుగు వేయకుండా సీఎం చంద్రబాబు క్షేత్ర స్థాయిలో ఉండి సహాయ చర్యలు చేపట్టారన్నారు. గతంలో జగన్‌మోహన్‌రెడ్డి ఇలాంటి కార్యక్రమాలు చేపట్టిన దాఖలాలు లేవన్నారు. జగన్ పాలనలో రాజ్యసభ్యులు సీఎం ఛాంబర్‌కు వెళ్లలేని పరిస్థితి ఉండేదన్నారు. కానీ ప్రస్తుతం సీఎం చంద్రబాబు నాయుడు సమయపాలన పాటిస్తూ ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నారని కొనియాడారు. ప్రస్తుతం రివర్స్‌టెండరింగ్ విధానాన్ని కూడా రద్దు చేయడం జరిగిందన్నారు. మున్సిపల్ శాఖకు రావాల్సిన నిధులన్నీ జగన్ డైవర్ట్ చేసి ఖజానాను ఖాళీ చేశారని మండిపడ్డారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం వచ్చాక పరిస్థితులన్నింటిని చక్కదిద్దడం జరుగుతుందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం దీపావళికి మహిళలకు మూడు సిలిండర్ల పథకాన్ని అమలు చేస్తామని తెలియజేశారు. గత ప్రభుత్వం వల్ల గాడి తప్పిన పాలనను ఓ ప్రణాళికబద్ధంగా సక్రమంగా చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారని, ప్రజలు కాస్త ఓపికపడితే సంవత్సరం లోపు అంతా చక్కదిద్దుకుంటుందని మంత్రి నారాయణ హామీ ఇచ్చారు.

## నెల్లూరు డిఆర్డిఏ పిడి సాంబశివారెడ్డి బదిలీ



**నెల్లూరు అర్బన్, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త** నెల్లూరు డిఆర్డీఎపిడి సాంబశివారెడ్డి బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈయన తన మాతృ శాఖ పంచాయితీ రాజ్, రూరల్ డెవలప్మెంట్ నందు రిపోర్ట్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. గత మూడేళ్ల పైగా డిఆర్‌డిఏ పిడిగా సేవలు అందించారు. ఈయన స్థానంలో నాగరాజు కుమారిని పిడిగా బాధ్యతలు చేపట్టనున్నారు.

## నెల్లూరు రూరల్ వైసిపికి భారీ షాక్



**నెల్లూరు రూరల్, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త** నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి చెంతకు నెల్లూరు రూరల్ మండల పరిషత్ అధ్యక్షుడు బూడిద విజయ్ కుమార్ యాదవ్ ఆదివారం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని, టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డిని కలిసిన నెల్లూరు రూరల్ మండల పరిషత్ అధ్యక్షుడు బూడిద విజయకుమార్ యాదవ్, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని, టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డిని శాలువాతో సత్కరించిన నెల్లూరు రూరల్ మండల పరిషత్ అధ్యక్షుడు బూడిద విజయ్ కుమార్ యాదవ్ అదే విధంగా తెలుగుదేశం పార్టీలో చేరేందుకు సంసిద్ధత వ్యక్తం చేశారు.

# ప్రజల కోసం పరితపించే వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు

## సంక్షోభంలోను ప్రజలకు సంక్షేమ పథకాలు ఎమ్మెల్యే



**కావలి, సెప్టెంబరు 22 ప్రభాతవార్త** ప్రజల కోసం నిరంతరం పరితపించే వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. కావలి పట్టణంలోని 38వ వార్డులో ఆదివారం మూడవ రోజైన 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. కూటమి ప్రభుత్వంలో జరిగిన వంద రోజుల పాలన వివరిస్తూ ఎమ్మెల్యే కరపత్రాలు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే దగుమాటికి ప్రజలు నీరాజనం పలికారు. ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. వైసిపి పాలనలో ఐదేళ్ల రాజకీయ అక్కసు ప్రదర్శించి రాక్షసానందం పొందిన నిరంకుశత్వం బద్దలై ప్రజల ఆకాంక్షల నుంచి ఉదయించిన కూటమి ప్రభుత్వానికి వంద రోజులు పూర్తయిందన్నారు. ప్రజల ఆకాంక్షలకు పట్టంకడుతూ అభివృద్దే కంకణంగా ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నిజం చేస్తూ వైసిపి అరాచకత్వంతో కుంటుపడిన కావలి నియోజకవర్గానికి మళ్లీ జవసత్వాలు కల్పిస్తూ కూటమి ప్రభుత్వం రూపురేఖలు మార్చే దిశగా ఈ వంద రోజుల్లో వడవడిగా ఎన్నో అడుగులు వేసుకుంటూ ముందుకు నడుస్తుందన్నారు. సంక్షోభంలోనూ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా రాష్ట్రం ముందుకు నడుస్తుందన్నారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా గద్దెనెక్కిన వెంటనే ఐదు ఫైళ్లపై సంతకాలు చేయడం జరిగిందన్నారు. పెన్షన్లను నేరుగా లబ్దిదారులకు అందజేస్తున్నారన్నారు. అన్న క్యాంటిన్లు కళకళలాడుతున్నాయన్నారు. విజయవాడ వరద బాధితులకు తక్షణ సాయం అందించి అందరి ప్రశంసలు అందుకున్న ఘనత చంద్రబాబుకే దక్కిందన్నారు. కావలి పట్టణంలో అమృత పథకం ఫైలాన్ కూల్చిన చోటే ఐ లవ్ కావలి ఐకాన్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అమృత పథకం పనులను త్వరలో పూర్తి చేసి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరుగుతుందన్నారు. కొత్తగా 7 వేల 500 ఇళ్ళకు తాగునీరు ఇవ్వడం జరుగుతుందన్నారు. 2008 నుండి పెండింగ్‌లో వున్న వైకుంఠపురం ఫ్లైవోవర్ బ్రిడ్జి పనులు త్వరలో ప్రారంభిస్తామన్నారు. కావలి రైల్వే స్టేషన్‌లో లిఫ్ట్ సౌకర్యం ఏర్పాటు చేస్తున్నామన్నారు. అనపుగుంట మురుగు నీరు వైకుంఠపురం బావులలో ఇంక కుండా డ్రైనేజి వ్యవస్థ ద్వారా బయటకు పంపే ఏర్పాటు చేస్తామన్నారు. కావలి నియోజకవర్గ చరిత్రలో రికార్డు మెజార్టీ అందించి కావలి ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించిన ప్రతి ఒక్కరికి పేరుపేరున ధన్యవాదాలు చెబుతున్నానన్నారు.ప్రజలకు నిరంతరం అందుబాటులో వుంటానన్నారు. ఎలాంటి సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రావణ్‌కుమార్, మున్సిపల్ డిఇ సాయిరాం, టిడిపి రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్‌బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు, లీగల్ సెల్ కావలి నియోజకవర్గ కన్వీనర్ గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి, టిడిపి నేతలు పోతుగంటి అలేఖ్య, కండ్లగుంట మధుబాబునాయుడు, బెజవాడ రవీంద్ర, జనసేన నేతలు పొబ్బా సాయివిఠల్, సమ్మన వెంకట సుబ్బయ్య, బిజెపి నేత కుట్టుబోయిన బ్రహ్మానందం, వార్డు నాయకులు, సచివాలయ సిబ్బంది, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, సెప్టెంబర్22, ప్రభాత వార్త:** మండలంలోని సోమశిల జలాశయానికి ఆదివారం సాయంత్రానికి 11, 200 క్యూసెక్కుల వంతున వరదనీరు వచ్చి చేరుతోంది. దీంతో 51.017 టిఎంసిలకు నీటిమట్టం చేరింది. జలాశయం నుండి దిగువకు ఎస్ఎఫ్‌సి కెనాల్‌కు 5క్యూసెక్కులు, పెన్నా డెల్టాకు 600క్యూసెక్కులు, కండలేరు వరదకాలువకు 10వేల క్యూసెక్కులు, వంతున దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం జలాశయంలో 96.489 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

# రాష్ట్ర సిఎం చంద్రబాబు ఉండటం మన అదృష్టం



**అవిశ్రాంతంగా పనిచేస్తూ ప్రజలకు మేలు చేస్తున్నారు**
**100 రోజుల్లో 100 అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు**
**రోబోలాగా పనిచేసే ముఖ్యమంత్రి మన చంద్రబాబు**
**మంత్రి నారాయణతో కలిసి 40వ డివిజన్‌లో ఇది మంచి ప్రభుత్వంలో పాల్గొన్న ఎంపీ వేమిరెడ్డి**

**నెల్లూరు రూరల్, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త** రాష్ట్ర ఉన్నతి కోసం అవిశ్రాంతంగా పనిచేసే వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. 100 రోజుల్లో 100 అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించడం ఆయనకే సాధ్యమైందని కొనియాడారు. ఆదివారం నెల్లూరు నగరంలోని 40వ డివిజన్‌లో రాష్ట్ర పుర పాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణతో కలిసి ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమంలో పాల్గొన్నారు. డివిజన్‌కు విచ్చేసిన మంత్రి నారాయణకు టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ క్రమంలో డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. ఈ క్రమంలో డివిజన్ లోని పలు ప్రాంతాల్లో పర్యటించిన మంత్రి నారాయణ, ఎంపి వేమిరెడ్డి, టిడిపి జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ ఇంటింటికి వెళ్లి ఈ వంద రోజుల్లో ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగిన మంచిని వివరించారు. ఈ సందర్భంగా ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి నారాయణతో కలిసి పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు అధికారం చేపట్టిన తొలి 100 రోజుల్లోనే ఎన్నో సంక్షేమ, అభివృద్ధి పనులు చేపట్టిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యం స్వర్ణాంధ్ర–2047 అని, ఆయన అనుకుంటే తప్పకుండా సాధిస్తారన్నారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా ఈ వంద రోజుల్లో 100కు పైగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారని వివరించారు. పింఛన్ల పెంపు, ఉచిత ఇసుక, మెగా డిఎస్సి వంటి హామీలను అమలు చేసి చూపారన్నారు. విజయవాడలో ప్రజలు వరదల నుంచి త్వరగా బయట పడ్డారంటే అందుకు సిఎం చంద్రబాబు, మంత్రి నారాయణ కారణమని గుర్తు చేశారు. ఒక రోబో లాగా పనిచేస్తారని, అవిశ్రాంతంగా పనిచేసే సిఎం దొరకడం ప్రజల అదృష్టమన్నారు. ప్రజల కష్టాల్లో ఉంటే తాను ముందు ఉండి సహాయ సహకారాలు అందించిన వ్యక్తి మంత్రి నారాయణ అని, ఆయన సేవలను ఎప్పటికీ మర్చిపోలేమన్నారు. మంత్రి సహకారంతో జిల్లా అభివృద్ధి సాధిస్తుందన్నారు. దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోందని, మహిళల ఉచిత ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోందని మహిళల ఉచిత బస్సు ప్రయాణం నిమిత్తం 1489 కొత్త బస్సుల కొనుగోలు చేస్తోందన్నారు.ఆ హామీలు కూడా త్వరలోనే నెరవేరతాయన్నారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా 13326 గ్రామ పంచాయితీల్లో ఒకే రోజు గ్రామ సభలు నిర్వహించి, డిప్యూటీ సిఎం రికార్డు సృష్టించారని అన్నారు. రాబోయే రోజుల్లో సిఎం చంద్రబాబు నాయకత్వంలో మరింత అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు అవుతాయని ఎంపి వేమిరెడ్డి అన్నారు. అనంతరం మంత్రి నారాయణ మాట్లాడుతూ ఇది మంచి ప్రభుత్వం అనే ఓ కార్యక్రమాన్ని చేపట్టి ఈ రోజుల పాలనలో ప్రభుత్వం ఏమి చేసిందో ప్రజలకు వివరిస్తుంటే వారి ఆనందానికి హద్దుల్లేకుండా పోతున్నాయని హర్షం వ్యక్తం చేశారు. పెన్షన్ల విషయంలో చెప్పిన మాట ప్రకారం రూ. 3000 పింఛన్‌ను రూ. 4000లకు చేశారని, దివ్యాంగులకు ఏకంగా రూ. 6000 పెన్షన్ నగదు ఇస్తున్నామన్నారు. ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్న వారి కోసం డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేసి 16437 మందికి ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. గత ప్రభుత్వం బకాయిలు పెట్టిన రూ. 1674 కోట్ల నిధులను రైతులకు ఇవ్వడం జరిగిందని చెప్పారు. కూటమి ప్రభఉత్వం రాగానే రాష్ట్ర వ్యాప్తంగా అన్న క్యాంటీన్లను రీఓపెన్ చేశామని తెలియజేశారు. ప్రజలకు నష్టం సమకూర్చే ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ రద్దు చేశామని చెప్పారు. సిఎం చంద్రబాబు నాయుడు సమయపాలన పాటిస్తూ ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నారని కొనియాడారు. టిటిడి విషయంలో రివర్స్ టెండరింగ్ ద్వారా సర్వం నాశనం చేశారని మండిపడ్డారు. ప్రస్తుతం రివర్స్ టెండరింగ్ విధానాన్ని కూడా రద్దు చేయడం జరిగిందని చెప్పారు. గత ప్రభుత్వం వల్ల గాడి తప్పిన పాలనను ఓ ప్రణాళికాబద్ధంగా సక్రమంగా చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారని, ప్రజలు కాస్త ఓపికపడితే సంవత్సరం లోపు అంతా చక్కదిద్దుకుంటుందని మంత్రి నారాయణ హామీ ఇచ్చారు. అనంతరం టిడిపి జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ సూర్యతేజ్, ఇతర అధికారులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బుచ్చిరెడ్డిపాళెం మున్సిఫల్ కార్యాలయం



**బుచ్చి సెప్టెంబర్ 22 ప్రభాతవార్త** గత ప్రభుత్వం హయాంలో నిధులు లేక ఆగిపోయిన మున్సిఫల్ కార్యాలయం నిర్మాణం పనులను కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి టెంకాయకొట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు ఈ భవనం నిర్మాణానికి శంకుస్థాపన జరిగిందని నేను నిర్మాణ పనులను పునః ప్రారంభించేందుకు వచ్చానని ఆమె తెలిపారు. ఆరు నెలలో భవన నిర్మాణం పూర్తి చేయనున్నట్లు తెలిపారు.ఈకార్యక్రమంలో కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా రైతు అధ్యక్షులు నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి మండల టిడిపి అధ్యక్షులు ఎంవి శేషయ్య, తెలుగుదేశం నాయకులు బత్తల హరికృష్ణా, వింజం రామానాయుడు . బండ్లకొండయ్య, తాళ్ళ నరసింహస్వామి, కౌన్సిలర్ తాళ్ళ వైష్ణవి, కౌన్సిలర్ జూగుంట కళ్యాణ్,కౌన్సిలర్ అందె ప్రత్యూషా, జూగుంట పురుషోత్తమ్, నెల్లూరు దయాకర్‌రెడ్డి, వింజం మహేష్, బచ్చాభాయి,బవన నిర్మాణ కాంట్రాక్టర్ మురళీ,దుగ్గిశెట్టి హరినాద్, చెంబేటి ప్రసాద్, దశరద్, వల్లూరు శ్రీనివాసులు, ఉసురుపాటి ప్రసాద్,ఇప్పగుంట సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నారాయణకి స్వాగతం పలికిన ధర్మవరం



**నెల్లూరు, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త– వైద్యం** విజయవాడ వరద బాధితులను ఆదుకుని, ముంపు గురైన ప్రాంతాలను సాధారణ స్థితికి తీసుకువచ్చి చంద్రబాబునాయుడుతో పాటు కష్టపడి స్థానికులకు ఆకలి తీర్చి, ఆదివారం నెల్లూరు నగరానికి విచ్చేసిన రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణకి తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు 47వ డివిజన్ టీడీపీ ఇన్‌ఛార్జీ డాక్టర్ ధర్మవరం గణేష్ కుమార్లు పుష్పగుచ్చాన్ని అందించి ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ బుడమేరు వరదల్లో చిక్కుకున్న బాధితులకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణలు వారిని ఆదుకున్న తీరు ఆమోఘమని కొనియాడారు. చరిత్రలో ఇప్పటి వరకు రాష్ట్రంలో వరదలు వచ్చినప్పుడు అనేక సార్లు టీడీపీ హయాంలో బాధితులకు తక్షణ సహాయక చర్యలు అందించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి దక్కుతుందని అన్నారు. చంద్రబాబునాయుడు, నారాయణలు చేపట్టిన చర్యలతో ఇకపై బుడమేరు ప్రాంతాలు ముంపుకు గురయ్యే ఆటంకాలు కూడా ఇప్పటికే పూర్తి చేశారని ఇకపై బుడమేరు ప్రాంతాలు ముంపుకు గురికావని సుబ్బారావు తెలిపారు. సీఎంతో పాటు పది రోజులపాటు కష్టపడి బాధితులకు సహాయ సహకారాలు అందించిన నారాయణని అభినందిస్తూ నారాయణ కుమార్తె అయిన సింధూర కూడా తనవంతు వరద బాధితులకు సహాయాన్ని అందించారని కొనియాడారు. ఈ స్వాగత కార్యక్రమంలో ఆ డివిజన్‌కి చెందిన పలువురు నాయకులు కూడా పాల్గొన్నారు.

# వంద రోజుల కూటమి ప్రభుత్వ పాలన పట్ల ప్రజలు ఆనందం

**టిడిపి ప్రతి కార్యకర్తకు ఎల్లవేళలా అండగా ఉంటా**
**టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాలేపాటి సుబ్బానాయుడు**



**కావలి, సెప్టెంబరు 22 ప్రభాతవార్త** వంద రోజుల ఎన్డీఏ కూటమి ప్రభుత్వ పాలన పట్ల ప్రజలు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారని, విజయోత్సవ సంబరాలు చేసుకుంటున్నారని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు,కావలి నియోజకవర్గ టిడిపి మాజీ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు తెలిపారు. ఆదివారం కావలి పట్టణంలోని ఆయన స్వగృహంలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గాడి తప్పిన పాలనను చంద్రబాబు ముఖ్యమంత్రిగా గద్దెనెక్కి ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారన్నారు. ప్రజలకు 4 వేల రూపాయలు పెన్షన్ ఇస్తానని హామీ ఇచ్చిన చంద్రబాబు అధికారంలోకి రాగానే జులై 1వ తేదిన 3 వేలు కలిపి 7 వేల రూపాయలు అందజేసి శభాష్ చంద్రబాబు అనిపించుకున్నారన్నారు. గత నెలలో 1వ తేది ముందే పెన్షన్‌ను పంపిణీ చేసి అందరి మన్ననలు పొందారన్నారు. వైసిపి పాలనలో వాలంటీర్లను పెట్టి పెన్షన్ కోతలు విధించిందన్నారు. ఇప్పుడు సచివాలయ ఉద్యోగులచే పెన్షన్‌ను సంపూర్ణంగా అందిస్తున్న ఘనత చంద్రబాబుకు దక్కిందన్నారు. గతంలో నాసిరకమైన మద్యం ఏరుల్లా పారించి లక్షలాది మంది ప్రజల ప్రాణాలను బలిగొన్నారని, ఎంతో మంది ప్రజలను ఆసుపత్రి పాలు చేసిన చరిత్ర జగన్‌రెడ్డిదేనన్నారు. త్వరలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 99 రూపాయలకే నాణ్యమైన మద్యం అందిస్తున్నారన్నారు. అలాగే అన్న క్యాంటిన్లను ప్రారంభించి పేదల ఆకలి తీరుస్తున్నారన్నారు. ల్యాండ్ టైటలింగ్ యాక్ట్‌ను రద్దు చేసి ప్రజల కళ్లలో ఆనందాన్ని చవిచూశారన్నారు. కావలిలో వుండేది తెలుగుదేశం పార్టీ ఒక్కటేనన్నారు. ఇక్కడ వర్గాలంటూ లేవన్నారు. ఒకే వర్గం చంద్రబాబునాయుడు వర్గమని తెలిపారు. గతంలో తాను కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు చేపట్టినప్పుడు ఎంతోమంది నాయకులు నన్ను నమ్మి రోడ్డు మీదకు వచ్చారన్నారు. వారందరికి ఎల్లవేళలా అందుబాటులో వుంటానన్నారు. వారి కోసం పనిచేసేందుకు ఎంత దూరమైనా సిద్ధమేనన్నారు. గతంలో ప్రజా సమస్యలపై పోరాడిన తనపై 16 కేసులు బనాయించారన్నారు. ప్రజల కోసం పోరాడిన ప్రతి నిరసనకు ఒక కేసు నమోదు చేశారన్నారు. కావలి పట్టణంలో, నియోజకవర్గంలో వైసిపి వారికి ఎవరు పనిచేసినా ఒప్పుకునేది లేదని మాలేపాటి సుబ్బానాయుడు ఖరాఖండిగా తేల్చి చెప్పారు.

**బీద రవిచంద్ర నాయకత్వంలో తుమ్మలపెంట, దగదర్తి, బుచ్చి, ఇస్కపల్లి రోడ్లు మంజూరు...**గత తెలుగుదేశం ప్రభుత్వ పాలనలో పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా వున్న నారా లోకేష్‌బాబుతో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్ పోరాడి తుమ్మలపెంట, దగదర్తి, బుచ్చి, ఇస్కపల్లి రోడ్లను మంజూరు చేయించారని మాలేపాటి తెలిపారు. అయితే గత వైసిపి పాలనలో ఆ రోడ్లను వేయకుండా ప్రజల్ని ఇబ్బంది పెట్టారన్నారు. మళ్లీ టిడిపి పాలన వచ్చిందన్నారు. ఇప్పుడు ఈ రోడ్ల పనులన్నీ మొదలు పెట్టడం జరిగిందన్నారు. అంతేకాకుండా ఆనాడు ఈ నియోజకవర్గంలోనే సాగునీటి కెనాల్స్‌పై పాదయాత్ర నిర్వహించి అనేక కెనాల్స్ వర్క్ ఆర్డర్లు నిధులు మంజూరు చేయించిన ఘనత బీద రవిచంద్రదేనన్నారు. ఈ సమావేశంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర, మాలే విజయ్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జొన్నవాడ కామాక్షమ్మతల్లి...... జీతాలిప్పించమ్మ



**బుచ్చి సెప్టెంబర్ 22 ప్రభాతవార్త** దక్షణభారత దేశంలో పేరు పొందిన పుణ్యక్షేత్రమైన శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి ఆలయంలో గత మూడు నెలలుగా జీతాలు లేక ఉద్యోగస్తులు ఇబ్బందులు పడుతున్నారు. అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు కొందర్ని తొలగించడం కూడా జరిగిందని తెలిసింది. ఇలాంటి పరిస్థితి ఎప్పుడు లేదని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి దేవస్థానంలో పనిచేస్తున్న కొంతమంది సిబ్బంది వాపోతున్నారు. రకరకాల కారణాలతో జీతాలు నిలిపివేశారని వారు వాపోతున్నారు. ఈప్రభుత్వం హయాంలో జీతాలు కూడా పెరగతాయని ఆశిస్తే జీతాలే లేవని అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆలయం లో అర్చకులు బయోమెట్రిక్ విధానం పెట్టడం తో వారు లబోదిబో మంటున్నారు. బయోమెట్రిక్ విధానం సరికాదని కోర్టు నుండి స్టే తీసుకొని వచ్చి వున్నా ఆలయ దానితో సంబంధం లేదు బయోమెట్రిక్ వేయాలని చెబుతున్నారని వారు వాపోతున్నారు. దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి స్పందించి జొన్నవాలో ఏమి జరుగుతోందో విచారించాలని జీతాలు రాని వారు అభ్యర్దిస్తున్నారు. గతంలో ఎప్పుడు ఇలా జీతాలు ఆపిని దాఖలాలు లేవని తెలుస్తోంది.

**వేలిముద్ర వేస్తేనే ఉచిత భోజనం** శ్రీమల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థానం అన్నదాన కార్యక్రమంలో కొత్తగా అధికారులు బయెమెట్రిక్ విధానం ప్రవేశపెట్టారు. వేలిముద్ర వేస్తే భోజనం పెడుతున్నారని భక్తులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.ముందే పండుగల సమయంలో, శుక్రవారం సమయంలో రద్దీ ఎక్కువగా ఉంటుం ది. ఆసమయంలో భక్తుల చేత వేలిముద్రలు వేయించుకొని భోజనం పెట్టడం అనే కార్యక్రమం తో భక్తులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది భక్తులు వేచి వుండలేక వెనుదిరిగి పోతున్నట్లు చెబుతున్నారు. జొన్నవాడ దేవస్థా నంపైన పాలకులు ప్రత్యేక దృష్టి పెట్టాలని పలువురు కోరుతున్నారు.

## కల్తినెయ్యి బాధితుల్ని శిక్షించాలి



**చేజర్ల సెప్టెంబర్ 22 ప్రభాతవార్త** తిరుమలలో శ్రీవారి లడ్డు ప్రసాదానికి వినియోగించే నెయ్యిలో జంతువుల కొవ్వుని సరఫరా చేసిన వారిని కఠినంగా శిక్షించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుంకు బాలయ్యానాయుడు డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతు కల్తినెయ్యితో లడ్డును తయారు చేయడం హిందూవుల మానోభావలను దెబ్బతియ్యడమేనని వారు విమర్శించారు. వైసిపి ప్రభుత్వంలో అన్ని అక్రమాలతోపాటు తిరుమల ప్రసాదాలలో కల్తి చేయ్యడం చాలా దారుణమైన చర్య అని అన్నారు.కోట్లాదిభక్తులను కలిగియున్న కలియుగ దైవం శ్రీవెంకటేశ్వరస్వామి ప్రసాదాన్ని కల్తి చేయ్యడం రాష్ట్రానికి చాలా అపచారమని అన్నారు. ఈ దారుణానికి వడికట్టిన వారిపైన కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## పినాకిని ఆశ్రమంలో గాంధీజీకి ఘన నివాళి




**ఇందుకూరుపేట, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త** పినాకిని సత్యాగ్రహ గాంధీ ఆశ్రమంలో సర్వమత ప్రార్ధనలు ఆదివారం జరిగింది. ఇందుకూరుపేట మండలం పల్లెపాలెం గ్రామంలో ముందుగా కమిటీ సభ్యులు గంపల మంజుల మహాత్మాగాంధీ విగ్రహానికి ఖాదీ వస్త్రం, నూలుమాల, ఆశ్రమ స్థలదాత పొనక కనకమ్మ విగ్రహానికి పట్టు వస్త్రము, నూలు మాల సమర్పించారు. గాందీజీ విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం స్కూల్ విద్యార్ధులకు మహాత్మాగాంధీ యొక్క జీవిత విశేషాలు గురించి, పినాకిని సత్యాగ్రహ గాంధీ ఆశ్రమం యొక్క చరిత్ర గురించి పిల్లలకు వివరించారు. అనంతరం తినుబండారాలను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ మేనేజర్ మనోజ్, స్కూల్ విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పొడపాటి శివకుమార్(చక్రి) బీజేపీలో చేరిక



**కందుకూరు, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త** జై భారత్ నేషనల్ పార్టీ తరపున ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసిన పొడపాటి చక్రి జై భారత్ నేషనల్ పార్టీకి రాజీనామా చేసి నేడు బీజేపీ పట్టణ శాఖలో నెల్లూరు జిల్లా ఇన్‌ఛార్జి వెంకయ్య నాయుడు సమక్షంలో చేరారు. మరియు భారతీయ జనతా పార్టీ ప్రాధమిక సభ్యత్వం పొందడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యఓలు మన్నేపల్లి వరప్రసాదరావు, ప్రధాన కార్యదర్శి చుండి మురళిధర్ ఉపాధ్యక్షులు బుర్ర కోటేశ్వరరావు, మాల్యాద్రి నాయుడు ,ఎస్టీ మోర్చా ఉపాధ్యక్షులు జగన్నాధం, వైకుంఠం, కార్యదర్శి యద్దనపూడి శ్రీధర్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ శివ, మహేశ్వరరావు, సీనియర్ నాయకులు ముప్వల భూషయ్య, గుంటి శ్రీను, మహిళ నాయకురాలు ఎన్ఎన్ఆర్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## పొడుగునాయుడు మృతి తీరని లోటు :మాదాల



**వలేటివారిపాలెం సెప్టెంబరు 22, ప్రభాతవార్త** మండలలోని అయ్యవారిపల్లెకి చెందిన ఉప్పుటూరి పెదకొండయ్యఅలియాస్ పొడుగునాయుడు మృతి తెదేపాకి తీరని లోటని మండల తెదెపా అధ్యక్షుడు మాదాల లక్ష్మినరసింహం అన్నారు.పొడుగునాయుడు (73)ఆయన మనుమడు దినేష్(10) శనివారం రాత్రి విజయవాడలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు.దినేష్‌ను పాఠశాలనుంచి బైక్ పై విజయవాడలోని తన ఇంటికి తీసుకొస్తుండగా టిప్పర్ ఢీకొని ప్రమాదం జరిగిందని బంధువులు తెలిపారు.ఆదివారం మృతదేహాలను స్వగ్రామంకి తీసుకొచ్చారు.దీంతో మృతుల బందుమిత్రులు శోకస ముద్రంలో మునిగిపోయారు.తెదేపా అధ్యక్షుడు మాదాల లక్ష్మినరసింహం,మాలకొండ ఆలయ మాజీ చైర్మన్ చెరువుపల్లి మాల్యాద్రి, లాయర్ ప్రగడ శ్రీనివాసరావు,పరిటాల బాస్కర్, కూడలి బాస్కర్ తదితరులు మృతులను సందర్శించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాదాల మాట్లాడుతూ పొడుగు నాయుడు గట్టి కార్యకర్తని కోల్పోయామన్నారు. తాతామనుమడు ఇద్దరు ఒకే సారి మృతిచెందడం బాధాకర మన్నారు.ఎమ్మెల్యే నాగేశ్వరరావు నేడు మృతదేహాన్ని సందర్శించి కుటుంబసభ్యులను ఓదార్చనున్నట్లు మాదాల తెలిపారు.

## నా బిడ్డకు రక్షణ కల్పించండి



**నెల్లూరు కార్పొరేషన్,సెప్టెంబర్ 22,ప్ర భాతవార్త :** నెల్లూరు నగరంలోని వెంకటేశ్వరపురం కు చెందిన సయ్యద్ మీరా మొహిద్దిన్ తన అల్లుడి నుండి నా బిడ్డను రక్షించాలని ఆదివారం నెల్లూరు జిల్లా జర్నలిస్టు భవన్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2016వ సంవత్సరంలో తన కుమార్తెకు వావిలేటిపాడుకు చెందిన షకీల్ అనే వ్యక్తితో వివాహం జరిగిందని, తన కుమార్తెకు పెళ్ళికానుక ఇల్లు ఇచ్చామని తెలిపారు. తన కుమార్తెకు ముగ్గురు పిల్లలు జన్మించి ఉన్నారు, 2022 సంవత్సరంలో వృత్తి రిత్యా నా అల్లుడు హైదరాబాద్ కి వెళ్లి నా కుమార్తె ఉండగా రెండో వివాహం చేసుకున్నాడని ఆరోపించారు.రొట్టెల పండుగకు రెండవ భార్యను నేరుగా నా కుమార్తె ఇంటికి తీసుకరావడం జరిగిందని,నా బిడ్డకు రెండో భార్యని నా అట్లుడు పరిచయం చేశారని వివరించారు.వెంటనే దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేసామని చెప్పారు.ఈ నెల 16వ తేదీన నాషాపు దగ్గరకు వచ్చినా కూతురికి ఇచ్చిన ఆస్తిని అమ్మి సొమ్ము చేసుకోవాలని చుశాడు. దీనికి తాను అంగీకరించకపోవడంతో నా షాప్ పై, నా కూతురు, భార్య పై అతి క్రూరంగా దాడి చేసి వెళ్లాడని పేర్కొన్నారు. స్థానికంగా ఉన్న రెండో నగర పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో పోలీసు అధికారులనే భయం లేకుండా తన కూతుర్ని వేధిస్తున్నాడని వాపోయారు. ఇప్పటికైనా పోలీస్ అధికారులు స్పందించి తన కూతుర్ని నా అల్లుడు భారి నుండీ కాపాడాలని కోరారు.ఈ సమావేశంలో ఫిరదోస్ తదతరులు పాల్గొన్నారు.

## ఇది మంచి ప్రభుత్వం: రాజ్యాంగబద్దంగా పాలన



**వలేటివారిపాలెం సెప్టెంబరు 22, ప్రభాతవార్త** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారధ్యంలో నడుస్తున్న కూటమి ప్రభుత్వము రాజ్యాంగ బద్ధంగా పాలన సాగిస్తుందని రిటైరడ్ హెడ్మాష్టర్ మాదాల మాల్యాద్రి అన్నారు. ఇదిమంచి ప్రభుత్వం కార్యక్రమంపై ఆయన మాట్లాడుతూ 100రోజుల చంద్రబాబుపాలనలో పెన్షన్ 4వేలకి పెంచారన్నారు.అన్నాక్యాంటీన్‌లు అమలుచేస్తూ పేదలకు పట్టెడన్నం పెడుతున్నారన్నారు. దీపావళినుంచి అక్కచెల్లెమ్మలకు గ్యాస్ కనెక్షన్‌లు ఇవ్వనున్నట్లు చెప్పారు. ఉద్యోగులుకు గతంలో 15,20వ తేదీలలో వచ్చినా..జీతాలు అందేవి కావన్నారు.నేడా జీతాలు 1వ తేదీనే చెల్లిస్తున్నట్లు తెలిపారు.1వ తెదీ సెలవైతే 31వతేదీనే పించన్లు పంపిణీచేస్తున్నారు.ఇటీవల విజయ వాడలో నెలకొన్న వరదబాధితుల సహాయకచర్యలు అద్బుతమన్నారు.74ఏళ్లవయస్సులో ఉన్న చంద్రబాబు నడుములలోతు వరదల్లో తిరుగుతూ సకాలంలో అన్ని సౌకర్యాలు అందించినట్లు తెలిపారు.ప్రభుత్వం 100రోజుల్లో పూర్తిగా విజయవంతమైందని ఆయన అన్నారు.న్యాయబద్దంగా రాజ్యంగబద్దంగా ప్రజల ఆమోదయోగ్యంగా పాలన చేస్తున్నారు.కందుకూరులో సైతం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మంచి ప్రభుత్వం నడుస్తుందని, సుపరిపాలన అందిస్తున్నారని మాదాల మాల్యాద్రి వ్యాఖ్యానించారు.

## నడింపల్లి గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం



**కావలి రూరల్, సెప్టెంబరు 22 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం అన్నగారిపాళెం పంచాయతీ నడింపల్లి గ్రామంలో కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి సూచనలతో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. సచివాలయం సిబ్బందితో కలిసి తెలుగుదేశం పార్టీ నాయకులు ఇంటింటికి వెళ్లి స్టిక్కర్లను అంటించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వంద రోజుల పాలనను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంటు తెలుగు యువత కార్యదర్శి పెనుబాపల వెంకటేశ్వర్లు, అనుపల్లి జనార్దన్, షేక్ నాగూర్, ఒట్టూరి వెంకట్రావులు పాల్గొన్నారు.

## విజిలెన్స్, హెల్త్ అధికారుల దాడుల నుంచి ఆయిల్ వ్యాపారస్తుల్ని ఆదుకోవాలి



**కావలి, సెప్టెంబరు 22 ప్రభాతవార్త** ఆయిల్ వ్యాపారస్తులపై విజిలెన్స్, హెల్త్ అధికారుల దాడుల్ని నివారించాలని విజిటబుల్ ఆయిల్స్ డీలర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సన్నపురెడ్డి పెంచలరెడ్డి కోరారు. ఆదివారం కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి కార్యాలయానికి ఆయిల్ మిల్లర్స్, ట్రేడర్స్ అసోసియేషన్ వ్యాపారస్తులు వెళ్లి ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. రాష్ట్ర అధ్యక్షులు సన్నపురెడ్డి పెంచలరెడ్డి ఎమ్మెల్యేను దుశ్శాలువతో సత్కరించి పూలబొకె అందజేసి మాట్లాడారు. కావలి పట్టణంలో విజిలెన్స్, హెల్త్ అధికారులు దాడులు నిర్వహిస్తూ వ్యాపారస్తుల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. వ్యాపారస్తుల్ని ఆదుకోవాలని కోరారు.

## ఎస్టీలకు రాజకీయంగా చట్టసభల్లో అవకాశం కల్పించాలి



నెల్లూరు, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త-వైద్యం శీలీఎస్టీలు రాజకీయంగా ఎదిగేందుకు వారికి చట్టసభల్లో తగు ప్రాధాన్యతను కల్పించాలని ఎస్టీ రాష్ట్ర మహాకూటమి అధ్యక్షుడు బాపట్ల వెంకటపతి డిమాండ్ చేశాడు. శనివారం నగరంలోని నక్కలోళ్ల కూడలి సమీపంలో ఉన్న స్థానిక గిరిజన భవన్‌లో ఆంధ్రప్రదేశ్ యానాది సంఘాల ఐక్య కార్యచరణ కమిటీ ఆధ్వర్యంలో ఎస్టీ వర్గీకరణ పై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్‌లోని యానాదులకు జరుగుతున్న అన్యాయాలపై, రాజకీయంగా రెండు పార్లమెంటు స్థానాలు, 9 అసెంబ్లీ స్థానాలు కేటాయించాల్సి ఉండగా కేవలం ఏడు స్థానాలకే పరిమితం చేయడం కారణమన్నాడు. సుప్రీం కోర్టు తీర్పు అనుసరించి ఎస్టీ వర్గీకరణ అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి అందజేయనున్నట్లు ఆయన తెలియజేశాడు. మైదాన ప్రాంతాలలోని గిరిజనులకు సదుపాయాలు కల్పనలో తోడ్పాటు అందించాలని, గిరిజనుల సమస్యలైనా ఆధార్ కార్డులు మంజూరు, నివాస స్థలాలు, ఉద్యోగ ఉపాధి కల్పనలు జరిగేటట్లు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి తీర్మాణం ద్వారా తెలియజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కేసీ పెంచలయ్య, పులి చెంచయ్య, బీఎల్ శేఖర్, సుధీర్, వై.మురళి, సీహెచ్ సీనయ్య, రమేష్, చేవూరు పద్మ, జయలక్ష్మీ, అనురాధ, కళావతి, రాష్ట్రంలోని యానాది కులాలకు సంబంధించిన వివిధ సంఘాలు కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గణపం ఓబులురెడ్డి స్మత్యర్ధం హాస్టల్ విద్యార్థులకు అన్నదానం

వింజమూరు, సెప్టెంబర్22ప్రభాతవార్త: వింజమూరు నివాసి , సంఘసంస్కర్త, సీనియర్ రాజకీయ వేత్త దివంగత గణపం ఓబులురెడ్డి స్మత్యర్థం ఆదివారం వింజమూరులోని ప్రభుత్వ వసతిగృహాల్లోని విద్యార్థులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి ఓబులురెడ్డి కుమార్తె తుంగా భారతి రెడ్డి , మనుమడు శివప్రజిత్ రెడ్డిలు అన్న దాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తోడ్పాటును అందించారని వారు తెలిపారు. వింజమూరులోని బిసి బాలురు, ఎస్సీ బాలుర, బాలికల, ఎస్టీ హాస్టల్ విద్యార్ధులకు స్వీట్,హాట్‌తో కూడిన రుచికరమైన భోజనాన్ని ఏర్పాటు చేశారుదద. ఈకార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## నేడేఆత్మకూరుకు మంత్రి ఆనం రాక

ఆత్మకూరు,సెప్టెంబర్22ప్రభాతవార్త: సోమవారం ఉదయం 10గంటలకు ఆత్మకూరు మున్సిపాల్టీ పరిధిలోని 22వ వార్డు పేరారెడ్డి పల్లిలో జరిగే మనమంచి ప్రభుత్వం కార్యక్రమానికి హాజరవుతారని, అనంతరం సాయంత్రం 6గంటలకు తిరుపతి జిల్లా వెంకటగిరిలో శ్రీశ్రీశ్రీపోలేరమ్మ అమ్మవారి స్వర్ణపాదుకల ఉత్సవంలో వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణతో కలిసి పాల్గొంటారని మంత్రి క్యాంప్ కార్యాలయ ప్రతినిధులు తెలిపారు.

# అవినీతి నిరోధానికి కృషి చేస్తా

## జిల్లా అధ్యక్షులు షేక్ మహబూభాషా



**నెల్లూరు ప్రభాతవార్త సెప్టెంబర్ 22 ప్రభాతవార్త** నెల్లూరు నగరంలోని పొదలకూరురోడ్డులో పద్మావతి సెంటర్‌లోఆదివారం నెల్లూరు జిల్లా అధ్యక్షులు షేక్ మహబూభాషాఏక్తాయాంటి కరప్షన్ సంస్ద నూతన కార్యాలయం ప్రారంబోత్సవం చేశారు. ఈకార్యక్రమం ఏక్తా యాంటి కరప్షన్ సంస్ద ఆల్ ఇండియా చీఫ్‌జనరల్ సెక్రటరీ కె.అబ్దుల్ రెహమాన్ చేతులు మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కె .అబ్దుల్ రహమాన్ మాట్లాడుతు దేశంలో ఎక్కడ చూసినా అవినీతి రాజ్యమేలుతుందని అన్నారు. అవినీతిని నిరోధించడం కొరకు బాధితులకు అండగా నిలిచేందుకు నేడు దేశం మొత్తం మీద అనేక మంది పౌరులు ఏక్తా యాంటి కరప్షన్‌తో కలిసి పనిచేసేందుకు ముందుకొస్తున్నారని తెలిపారు. పలు రాష్ట్రాలలో, ప్రాంతాలలో తమ కార్యాలయాలు వెలుస్తున్నందునకు ఆయన హర్షం వ్యక్తంచేశారు. అవినీతి రహిత భారతదేశం లక్ష్యంగా తమ సంస్ద పనిచేస్తుందని అన్నారు. అనంతరం జిల్లా అద్యక్షులు మహబూభాషా మాట్లాడుతు పేద మద్య తరగతి ప్రజలు ప్రభుత్వ కార్యాలయంలో ఏ పనికావాలన్నా లంచం ఇవ్వనిదే ఏ పనిచేయించుకోలేని పరిస్థితి అన్నారు. ఇలాంటి వారికి అండగా నిలబడుతు అవినీతిని నిరోదించడమే లక్ష్యంగా ఏక్త యాంటికరప్షన్ సంస్ద పనిచేస్తుందని అన్నారు. బాధితులకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని అన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ షఫివుల్లారెహమాన్, తమిళనాడు రాష్ట్ర అద్యక్షులు పి. సుదర్శనం, నెల్లూరు జిల్లా లెబర్ ప్రెసిడెంట్ షేక్ ఖాదర్‌వలీ,తమిళనాడు యూత్ ప్రెసిడెంట్ కె .కరిముల్లా, మన హాస్పటల్ డాక్టర్ మారం సుధాకర్, ఏక్తా యాంటి కరప్షన్ సభ్యులు తదితరులు పాల్గోన్నారు.

## ప్రజలకు మంచి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే



**కందుకూరు, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త** రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మంచి పాలన అందిస్తోందని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. ఇది మంచి ప్రభుత్వం 3వ రోజు కార్యక్రమం కందుకూరు పట్టణంలోని పోతురాజు మిట్ట ప్రాంతంలో జరిగింది. ముందుగా వార్డు నాయకులు ఎమ్మెల్యేకి ఘనంగా స్వాగతం పలికారు. పోతురాజు స్వామి గుడి వద్ద జరిగిన పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. పట్టణ పరిధిలోని పోతురాజు మిట్ట ప్రాంతంలో ఇంటింటికి ప్రభుత్వం 100 రోజుల్లో అమలు చేసిన సంక్షేమ పథకాలు కరపత్రాలు, స్టిక్కర్లను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 100 రోజుల ఎన్డీఏ పాలనలో సీఎం చంద్రబాబునాయుడు అనేక సంక్షేమ పథకాలతో ప్రజల చేత ఇది మంచి ప్రభుత్వం అని అనిపించుకున్నారన్నారు. అవ్వాతాతల పెన్షన్ రూ.4వేలకు, వికలాంగుల పెన్షన్ రూ.6వేలకు, లక్షలాది మంది పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లు, యువత భవిష్యత్తుకు మెగా డీఎస్సీ, ప్రజల ఆస్తుల భద్రతకుల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, వరదబాధితులను ఆదుకోవడం లాంటి అనేక సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు సాగుతుందన్నారు. కేంద్రం, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వాలు ఉన్నాయని, ప్రజల కోసమే పని చేస్తున్నాయని తెలిపారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన సూపర్‌సిక్స్ పథకాలను త్వరలోనే అమలు చేస్తామని, అక్టోబర్ నెలలో నూతన పెన్షన్లకు శ్రీకారం చుడతామన్నారు. దీపావళి పండుగ నుంచి ఉచితంగా మహిళలకు మూడు సిలిండర్లు పథకం అమలు చేయడానికి ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు. గతంలో పట్టణంలో ఆక్రమణకు గురైన ప్రభుత్వ స్థలాలను తిరిగి స్వాధీన పరుచుకుని పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేయుటకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. ఇల్లు లేని పేదవారికి పట్టణంలోని 2 సెంట్లు స్థలాన్ని, సొంత స్థలం ఉండి ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం సుమారు 4లక్షల రూపాయలు అందిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యంగా ఈ ప్రాంత ప్రజలు ఇబ్బంది పడుతున్న డంపింగ్ యార్డు సమస్యను ఆరు నెలలో ఈ ప్రాంతం నుంచి ప్రజలకు ఇబ్బంది లేని ప్రాంతానికి తరలిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ప్రజల నుంచి ఎమ్మెల్యే వారు నేరుగా అర్జీలు స్వీకరించి వాటిని త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పట్టణ మున్సిపల్ కమీషనర్ కే.అనూష, ఎమ్మార్వో ఇక్బాల్, పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, పట్టణ మాజీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఉప్పుటూరి శ్రీనివాసరావు, ఉన్నం వీరాస్వామి, వార్డు నాయకులు మంగపాటి శ్రీనివాసరావు, వడ్డేళ్ళ రవిచంద్ర, బెజవాడ వెంకటేశ్వర్లు, షేక్ సలాం కోటపూరి శ్రీనివాసులు, నాయకులు చదలవాడ కొండయ్య, చిలకపాటి మధుబాబు, ముచ్చు శ్రీను, షేక్ రఫీ, జనసేన, బీజేపీ పార్టీ నాయకులు, వివిధ కమిటీల అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.




## టిడిపి రాష్ట్ర నేతలను కలిస్తే నరికేస్తారా...చంపేస్తారా : టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు మన్నవ రవిచంద్ర



**కావలి, సెప్టెంబరు 22 ప్రభాతవార్త** ఒక అమ్మ, అబ్బకు పుట్టాను కాబట్టే పార్టీ మారలేదని, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నేతలను కలిస్తే నరికేస్తాం, చంపేస్తాం అని అంటారా అంటూ టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు మన్నవ రవిచంద్ర ఆవేశంగా మాట్లాడారు. కావలిలోని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాలేపాటి నివాసంలో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మన్నవ రవిచంద్ర మాట్లాడారు. 1982 మార్చి 29వ తేదిన నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించినప్పుడు కావలి నుండి వెళ్లి ఆయన సమక్షంలో పార్టీలో చేరిన అతి కొద్ది మందిలో తాను ఒకడునని రవిచంద్ర తెలిపారు. తాను ఒక అమ్మ, అబ్బకు పుట్టిన వాడును కాబట్టి నాటి నుండి నేటి వరకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తగా నిజాయితీగా సేవలందిస్తున్నానన్నారు. నా తుది శ్వాస ఉన్నంత వరకు తెలుగుదేశం పార్టీలోనే కొనసాగుతానన్నారు. నా చితి మంటలపై కూడా తెలుగుదేశం పార్టీ జెండా వుంటుందని మన్నవ రవిచంద్ర ఉద్వేగభరితంగా మాట్లాడారు. నా జీవిత కాలంలో పార్టీకి ఎప్పుడు ద్రోహం చేయలేదని నాపై ఆరోపణలు చేసిన వారు కాణిపాక విఘ్నేశ్వరుడి ఆలయం వద్ద ప్రమాణానికి సిద్ధమా అంటూ సవాల్ విసిరారు. మా సమస్యల్ని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్‌కు వివరించుకుంటే అడ్డంగా నరుకుతానని కొందరు మాట్లాడటం బాధాకరంగా వుందన్నారు. టిడిపి తరపున పాతళ్ళపల్లి వెంగళరావు పోటీ చేసిన తర్వాత ముప్వల వెంకట నారాయణ పోటీ చేస్తే ఆయనకే పనిచేశానన్నారు. 1994లో తన రాజకీయ గురువు గొట్టిపాటి కొండపనాయుడు తెలుగుదేశం పార్టీ టికెట్ ఇవ్వకపోవడంతో ఆయన ఇండిపెండెంట్‌గా పోటీ చేశారన్నారు. ఎన్టీఆర్ ఆదేశాల మేరకు టిడిపి అభ్యర్థిగా పోటీ చేసిన వంటేరు వేణుగోపాలరెడ్డికే మద్దతు ఇవ్వడం జరిగిందన్నారు. ఆ తర్వాత మాదాల జానకిరాం, బీద మస్తాన్‌రావు, కాటంరెడ్డి విష్ణువర్దన్‌రెడ్డిలు పోటీ చేసినా అంకితభావంతో పనిచేశానన్నారు. మొన్నటి ఎన్నికలలో కూడా తెలుగుదేశం పార్టీకి నా శాయశక్తులా పనిచేశానన్నారు. 2019లో వైసిపి గెలిచిన సమయంలో కావలిలో తెలుగుదేశం క్యాడర్ చెల్లాచెదురైతే కనీసం వైసిపి వారికి ఎదురుగా మాట్లాడేందుకు కూడా ముందుకు రాని పరిస్థితులలో నేను, మరికొంతమంది కలిసి కొద్దిరోజుల పాటు వైసిపిపై పోరాటం చేయడం జరిగిందని గుర్తు చేశారు. కరోనా సమయంలో కూడా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర సహాయ సహకారాలతో తాను, తనతో పాటు మరి కొందరు నాయకులు సొంత నిధులు వెచ్చించి కావలి పట్టణంలో 18 వేల కుటుంబాలకు నిత్యావసర సరుకులు, కూరగాయలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఆ తర్వాత మాలేపాటి సుబ్బానాయుడు కావలి టిడిపి ఇన్‌చార్జ్‌గా వచ్చారన్నారు. ఆయన రాకతో వందలాది మంది కార్యకర్తలు రోడ్డు మీదకు వచ్చారన్నారు. అప్పటి నుండి టిడిపి చేపట్టిన ప్రతి కార్యక్రమాన్ని, మహానాడు, రాష్ట్రానికి ఇదేం ఖర్మ, సభ్యత్వ నమోదు, యువగళం పాదయాత్ర జయప్రదం చేశామన్నారు. తాను తెలుగుదేశం పార్టీ నుంచి ఏది ఆశించిన వాడిని కాదన్నారు. సొంత నిధులు వెచ్చించి పార్టీకి సహాయ సహకారాలు అందించానన్నారు. టిడిపి పార్టీకి తాను ద్రోహం చేసినట్లు మాట్లాడటం చాలా బాధాకరమన్నారు. నిరూపిస్తానని తెలియజేస్తే కాణిపాకం విఘ్నేశ్వరుడి దగ్గర ప్రమాణం చేసేందుకు సిద్ధంగా వున్నానన్నారు. టిడిపి యువనాయకులు మంత్రి నారా లోకేష్, టిడిపి అధ్యక్షులు పల్లా శ్రీనివాసులు, ముఖ్యనాయకులు కిలారి రాజేష్‌లను కలిసి విన్నవించుకుంటే అడ్డంగా నరికేస్తానని తెలపడం దేనికి సంకేతమని మన్నవ రవిచంద్ర ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు పాలనలో కూటమి పాలన అత్యద్భుతంగా వుందన్నారు. చంద్రబాబు చేపట్టే ప్రతి కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందన్నారు. ఈ సమావేశంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాలేపాటి సుబ్బానాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గారూ...బోగోలు సమస్యలపై కూడా దృష్టి పెట్టండి



**బిట్రగుంట, సెప్టెంబరు 22 ప్రభావార్త** మహారాజ రాజశ్రీ గౌరవనీయులైన కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డికి బోగోలు మండల ప్రజానీకం నమస్కరించి రాయునది. అయ్యా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వంద రోజులైన సందర్భంగా బోగోలు మండలానికి సోమవారం ఎన్డీఏ ప్రభుత్వం సాధించిన విజయాలపై ప్రజలతో మమేకమై వివరించేందుకు మీరు విచ్చేస్తున్న సందర్భంగా మండలంలోని పలు సమస్యల్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాం. మండలంలో జాతీయ రహదారికి కూతవేటు దూరంలో వున్న కోట్లాది రూపాయలతో నిర్మించి వున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అందులో వైద్య సిబ్బంది నియమింపబడ్డ ఈ మండలంలోని ప్రజలకు వైద్యం అందని ద్రాక్ష పండులా తయారైంది. పేరుకే 24 గంటలు పనిచేసే వైద్య కేంద్రంగా రికార్డు అయినప్పటికీ రాత్రి సమయాలలో వైద్యం సకాలంలో అందకపోవడంతో పేద ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు. ఇటీవల అల్లిమడుగు గిరిజన సంఘానికి చెందిన ఓ యువకుడికి పాము కాటు వేస్తే సకాలంలో సిబ్బంది స్పందించక పోవడంతో కావలి ఏరియా వైద్యశాలకు తరలించలోగా ప్రాణాలు కోల్పోయి ఆ కుటుంబం రోడ్డున పడింది. ఈ విషయమై ఇప్పటికే ప్రజాసంఘాలు ఆందోళన చేసి జిల్లా కలెక్టర్ దృష్టికి కూడా వెళ్లింది.ఈ వైద్యశాలను తక్షణమే గాడిలో పెట్టాలంటే దీనికి కమిటీ ఏర్పాటు చేయడంతో పాటు మీరు కూడా స్వయంగా సందర్శించి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా వుంది. అలాగే గత టిడిపి ప్రభుత్వ హయాంలో జక్కేపల్లి గూడూరు వద్ద కోట్ల రూపాయలు వెచ్చించి సమ్మర్ స్టోరేజ్ ప్రాజెక్టును మంజూరు చేయిస్తే ఇంత వరకు అది పూర్తిగాక ప్రతి వేసవి కాలంలో తాగునీటికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే యుద్ధప్రాతిపదికపై పూర్తి చేసి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాల్సి వుంది. అంతేకాకుండా మండలంలో రైతులకు సంబంధించి సాగునీటి కోసం డియం ఛానల్, ఎస్వీపియం ఛానల్ ప్రక్షాళన చేసి సంగం బ్యారేజి నుండి కావలి కాలువకు నేరుగా సోమశిల జలాలు అందేలా చర్యలు తీసుకోవాల్సి వుంది. చెరువులు, కాలువలు ఆక్రమణలకు గురై వర్షాకాలంలో ముంపునకు గురవుతున్నాయి. రైల్వే పరంగా కేంద్రంలో, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో వుండటంతో బోగోలు ఎల్సి గేటు స్థానంలో ప్రజల కష్టాలను తొలగించేందుకు ఫ్లైవోవర్, బాక్స్ టైపు బ్రిడ్జిల నిర్మాణాలకు జిల్లాకు చెందిన మంత్రులు, పార్లమెంటు సభ్యులు, రాజ్యసభ సభ్యుల సహకారంతో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సత్వరమే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలి. ఈ నిర్మాణాలు ప్రారంభించే లోగా రైల్వే పరిసరాలలో వ్యాపారాలు చేసుకునే వ్యాపారుల ఉపాధి దెబ్బతినకుండా ప్రత్యామ్నాయ సదుపాయాలు కల్పించాల్సి వుంది. కావలి నియోజకవర్గంలో తమదైన మార్కుతో పాలన ప్రారంభించి అందరి మన్ననలు పొందుతున్న మీరు వెనుకబడ్డ బోగోలు మండలంలో కూడా ఈ సమస్యలను పరిష్కరించి ప్రజా పాలన అందించాల మండల ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నాం.

## యువకులతో బిజేపి సభ్యత్వం - దాసరి



**విడవలూరు, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త** మండలం రామతీర్థం, దండిగుంట, వావిళ్ళ గ్రామాల్లో విస్తృతంగా యువకులతో బిజేపి సభ్యత్వ నమోదు కార్యక్రమం బిజేపి జిల్లా కార్యదర్శి దాసరి ప్రసాద్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ అతి పెద్ద జాతీయ పార్టీగా ఉందని పెద్ద సంఖ్యలో యువత చేరాలని పార్టీని బలపరచాలని తెలియజేశారు. నెల్లూరు జిల్లాలో సభ్యత్వ కార్యక్రమం వేగవంతంగా జరుగుతుంది. యువత బిజేపిపార్టీలో చేరాలని కోరారు.

## దారి చూపించండి సార్?



**విడవలూరు, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త** మండలం చౌకచర్ల పంచాయితీ అరుంధతి వాడ కాలనీలో దారి ఎన్నో ఏళ్ల నుండి గడ్డితో కమ్ముకుపోయి దారి లేకుండా పోయిందని కాలనీ వాసులు వాపోయారు. రోడ్డు పక్కన కాలువ నుండి కాలనీ చివరి వరకు వీధి ఉండేది అది కాస్త ముళ్ళ చెట్లతో నిండి ప్రమాదకరంగా ఉందన్నారు. వీధికి అందుబాటులో ఉన్న ప్రజలు రాకపోకలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని పలుమార్లు రెవెన్యూ పంచాయితీ పరిపాలకులకు తెలిపినా ప్రయోజనం లేకపోయిందన్నారు. రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం వలన ఉన్న వీధి అభివృద్ధికి నోచుకోలేకపోవడం బాధాకరమైన విషయమన్నారు. సంబంధిత అధికారులు మత్తు నిద్రలోంచి లేచి దళిత కాలనీ వాసుల సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

## ఆశానికేతన్ చిన్నారులకు అన్నదానం

**కావలి రూరల్, సెప్టెంబరు 22 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం తాళ్ళపాళెం ఆశానికేతన్ ఆశ్రమంలోని అనాద చిన్నారులకు ఆదివారం కావలి హ్యాపీ సేవా సంస్థ అధ్యక్షులు ఘనీబాషా ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఘనీబాషా మాట్లాడుతూ తమ సంస్థ సలహాదారులు చేవూరి ప్రభయ్య తండ్రి స్వర్గీయ చేవూరి కోటయ్య జ్ఞాపకార్థం ఈ కార్యక్రమం నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. ప్రార్థించే పెదవులకన్నా సాయం చేసే చేతులు మిన్న అని నిరుపేదలను ఆదుకునేందుకు ముందుకు రావాలన్నారు. అనంతరం ఆశ్రమంలో చదువుకుంటున్న విద్యార్థులకు విద్యాసామాగ్రి అందించారు. నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్స్, స్వీట్స్, ఫ్రూట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లోక్అదాలత్ సభ్యులు యం.మాలకొండారెడ్డి, దాతలు చేవూరు ప్రభయ్య, చేవూరి విజయ, సయ్యద్ నౌషద్, తాళ్ళపాళెం ఆశ్రమ నిర్వాహకులు సుబ్బారావు, సిస్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

## అంతిమ తీర్పు రిపోర్టర్‌కు ఘన సన్మానం



**అనంతసాగరం, సెప్టెంబర్22ప్రభాతవార్త:** అంతిమ తీర్పు రిపోర్టర్ కృష్ణ 25సంవత్స రాలకు పైగా పాత్రికేయ వృత్తిలో చేసిన సేవ లను గుర్తించి ఈనెల 14వ తేదీన బెంగు ళూరులో సోమలరాజు ఫౌండేసన్ 12వ వార్షికోత్సవం సందర్భంగా చైర్మెన్ శివారాజు నుండి భారతసేవా రత్న పురస్కారం అందు కున్న విషయం విదితమే. ఈసందర్భంగా ఆదివారం అనంతసాగరం మండలం సోమ శిల క్రీస్తు సంఘం చర్చిలో పాస్టర్ ఐ.నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో రిపోర్టర్ కృష్ణను సంఘం సభ్యులు, విలేఖ రులు, స్నేహితులు ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఇఒ-2 కాటంరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, అనంతసాగరం జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బట్రెడ్డి లక్ష్మీప్రసన్న హాజరయ్యారు. రిపోర్టర్ కృష్ణను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం విందు ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో డాక్టర్ సి.ఎస్.మూర్తి, క్రీస్తు సంఘం సభ్యులు, సోమశిల రిపోర్టర్లు రమేష్, ఐ.శ్రీని వాసులు, కోడి నాగేషు, చక్రి, మిత్రులు జంజనం నారాయణ, రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలన చంద్రబాబుతోనే సాధ్యం



**వింజమూరు, సెప్టెంబర్22ప్ర భాతవార్త:** రాష్ట్రంలో సుపరిపాలన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని టిడిపి మండల మా జీ కన్వీనర్ గూడా నరసారెడ్డి ఆది వారం వింజమూరు పంచాయతీ పరి ధిలోని చిట్టేటి మిట్టలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిం చా రు. ఈసందర్భంగా గూడా నరసారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబా బు నాయుడు ప్రభుత్వం ఏర్పాటు చేసి 100రోజులు అవుతున్న సందర్భంగా ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందిస్తుందన్నారు. నిరుద్యోగులకు మెగా డియస్సీ, ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్‌పెంపు, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, అన్న క్యాంటీన్ పున ఃప్రారంభం, విజయవాడలో వచ్చిన వరదల సమయంలో ప్రజలకిచ్చిన భరోసా , ప్రజలతో మమేకమై అంది స్తున్న పరిపాలన అద్భుతమన్నారు. ఉదయగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కాకర్ల సురేష్ నిరంతరం వెనుకబడిన ఉదయగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధిపథంలో నడిపేందుకు కృషి చేస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి యువ నాయకులు నవీన్, కార్యదర్శి నరేంద్ర, దండే పెంచలయ్య, ఇండ్ల మాలకొండయ్య, కప్పా రాజేంద్ర, వెంకటేష్, వెంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వ పాలన అద్భుతం





**వింజమూరు, సెప్టెంబర్22ప్రభాతవార్త:** రాష్ట్రంలో టిడిపి, జనసేన, బిజెపిల కూటమి ప్రభుత్వ పాలన అద్భుతంగా ఉందని తెలుగుదేశంపార్టీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు , సీనియర్ నాయకులు చిలకల వెంకటరెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు గంగపట్ల వెంగయ్యలు పేర్కొన్నారు. ఆదివారం నందిగుంట పంచాయతీ పరిధిలో కూటమి ప్రభుత్వం 100రోజుల పాలన సందర్భంగా గ్రామంలో ముందుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ చిత్రపటాలకు స్థానిక ప్రజలతో కలసి పాలాభిషేకం చేశారు. అనంతరం ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ 100రోజుల పాలనను వివరిస్తూ అవ్వతాతల పెన్షన్ 4వేలు, వికలాంగుల పెన్షన్ 6వేలు, అన్న క్యాంటీన్‌లు , మెగా డియస్సీ, ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ రద్దు, వరదబాధితులను ఆదుకోవడం లాంటి సంక్షేమ కార్యక్రమాలతో ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. కేంద్రం ,రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వాలు ఉండడంతో ప్రజలకు ఏ కష్టం లేకుండా పాలన అందిస్తున్నా రన్నారు. గత ప్రభుత్వ హయాంలో పంచాయతీల్లో నిధుల లేమితో అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారని, నేడు టిడిపి ప్రభుత్వ హయాంలో పంచాయతీలకు పెద్ద పీట వేస్తు నిధుల మంజూరుకు సత్వరమే చర్యలు చేపడుతున్నారన్నారు. ఇలాంటి మంచి ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించాలన్నారు. ఈకార్యక్రమంలో యూనిట్ ఇన్‌చార్జ్ కొండపల్లి వెంకటేశ్వర్లు, బూదాల లక్ష్మణ్, ప్రత్యేక కార్యదర్శి అశోక్, బూదాల ప్రేమదాస్, నాయకులు పాల్గొన్నారు.

## అక్ర ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

**గుడ్లూరు, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త** మండల పరిధిలోని నరసాపురం చెక్ పోస్టు వద్ద ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న 4 ఇసుక ట్రాక్టర్లను గుడ్లూరు ఎస్సై వెంకటరావు అదుపులోకి తీసుకున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను కావలికి తరలిస్తున్నారని డాక్టర్ డ్రైవర్ తెలిపారు. ట్రాక్టర్‌పై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచనున్నట్లు ఎస్సై తెలియజేశారు.

## గుడ్లూరు మండలంలో పారిశుధ్యం అధ్వాన్నం

### - ప్రబలుతున్న సీజనల్ వ్యాధులు



**గుడ్లూరు, సెప్టెంబర్ 22, ప్రభా తవార్త** గుడ్లూరు మండలంలో పారి శుధ్య లోపం కారణంగా ప్రజల్లో సీజనల్ వ్యాధులు భయం పట్టుకుందని వివిధ గ్రామాల్లో ప్రజలు భయాం దోళన చెందుతున్నారు. అడపాదడపా వర్షాలు పడుతున్నాయి. చాలా గ్రామా ల్లో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేక మురుగునీటితో వర్షపు నీరు చేరి రో డ్లపై ప్రవహిస్తోంది. దీంతో గ్రామా ల్లో పారిశుధ్య లోపం కొటొచ్చినట్లు కనపడుతుంది. ఈ కారణంగా రోడ్లపై ఉన్న మురికి నీరు దోమల వృద్ధి కేంద్రాలుగా మారుతున్నాయి. సీజనల్ వ్యాధుల పట్ల వైద్యాధికారులు ప్రజలను అప్రమత్తం చేస్తున్నా పారి శుధ్య లోపం కారణంగా వ్యాధులు ప్రబలుతుండటంతో సమస్యగా మారుతోందని వైద్యాధికారులు ప్రకటిస్తు న్నారు. పూలకుండీలు, నీటి తొట్లు, వాటర్ ఫిల్టర్లను మూడు రోజులకు ఒక సారి శుభ్రం చేసుకోవాలని, పాత టైర్లు, కొబ్బరిబోండాలు, పగిలిపోయిన కుండలు ఇంటి పరిసరాల్లో ఉంచకుండా చూసుకోవాలని సూ చించారు. దీంతో నిల్వ ఉండే నీటిలో దోమలు వృద్ధి చెంది ఆ దోమల కాటుతో ప్రజలు అనారోగ్యాల భారిన పడుతున్నారని అప్రమత్తంగా ఉండాలంటున్నారు. పారిశుధ్యం మెరుగు కోసం అధికారులు తీసుకుంటున్న చర్యలు నామమాత్రంగానే ఉన్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## బ్రాహ్మణక్రాకలో బిజెపి సేవా పక్షోత్సవాలు



**జలదంకి, సెప్టెంబర్22, ప్రభాతవార్త:** జలదంకి మండలం బ్రాహ్మణక్రాకలో ఆదివారం భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో సేవాపక్షోత్స వాలు జరిగాయి. ఈసందర్భంగ శుభ్రత పరిశుభ్రత పాటించి మొక్కలు నాటారు. స్థానిక జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల ఆవరణలో ఈకార్యక్రమం చేపట్టారు ఈసందర్భంగ యువనేత బిజెపి మండల ప్రధానకార్యదర్శి వంటేరు రాకేష్ మాట్లాడుతు దేశ ప్రధాని నరేంద్రమోది జన్మదినం సందర్భంగ ఈనెల17నుంచి అక్టోబర్ 6వరకు పలు సేవాకార్యక్రమాలు నిర్వహించేందుకు పార్టీ పిలుపునిచ్చిన నేపద్యంలో మొక్కలు నాటి పచ్చదనం పరిశుభ్రతపై అవగాహన కల్పించామని తెలిపారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కిసాన్‌మోర్చా డ్రైనేజిసెల్ కన్వీనర్ చల్లా హనుమారెడ్డి, మండల యువమోర్చాఅధ్యక్షుడు పెద్దిరెడ్డి సాయి, కూటమి నేతలు అక్కుల మహేష్‌రెడ్డి, ముత్యాల మధుసూదన్‌రెడ్డి, పున్నం రోసిరెడ్డి, డాక్టర్ ఎం సాయి, తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై రూరల్ పోలీసులు దాడులు

**కావలి, సెప్టెంబరు 22 ప్రభాతవార్త** కావలి మున్సిపాల్టీ పరిధిలోని మద్దూరుపాడు ఎయంసి మార్కెట్ ఎదురుగా వున్న ఖాళీ ప్రదేశంలో నిర్వహిస్తున్న పేకాట స్ధావరంపై కావలి రూరల్ పోలీసులు ఆదివారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడులలో రూరల్ సర్కిల్ ఇన్స పెక్టర్ బి.రాజేశ్వరరావు, రూరల్ ఎస్ఐ యం.బాజీబాబు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. పేకాట స్థావరంలో ఆరు మందిని పట్టుకున్నారు. వారి వద్ద వున్న 9 వేల 130 రూపాయలు నగదును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.

## బోగోలులో వ్యక్తిపై కత్తితో దాడి

**బిట్రగుంట, సెప్టెంబరు 22 ప్రభాతవార్త** మండల కేంద్రమైన బోగోలులో ఆదివారం గురజాల లక్ష్మయ్య అనే వ్యక్తిని ఆవుల సతీష్ అలియాస్ చిన్న కత్తితో పొడిచి గాయపర్చాడని బిట్రగుంట ఎస్ఐ భోజ్య తెలిపారు. మద్యం మత్తులో ఘర్షణ పడి ఈ దాడికి పాల్పడినట్లు తెలిపారు. గాయపడిన ఆయనను వైద్య చికిత్స నిమిత్తం కావలి ఏరియా వైద్యశాలకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## దుకాణదారులు జాతీయ రహదారిపై అక్రమణలు తొలగించాలి



**రాపూరు, సెప్టంబరు22ప్రభాతవార్త** మండలకేంద్రమైన రాపూరులో ప్రధా నంగా వున్న జాతియ రహదారి 56 5పై అక్రమణలను దుకాణదారులు తొలగించాలని రాపూరు ఎస్ఐ యం.వెంకట రాజేష్ తెలిపారు. ఆదివారం ఆయన బస్టాండ్‌లో ట్రాఫిక్‌పై దృష్టిసారించారు. ఈ సందర్భంగా జాతియ రహదారి డ్రైనేజ్ కాలువ హద్దుగా వ్యాపారాలు నిర్వహించుకోవాలని అలాకాకుండా ట్రాఫిక్‌కు ఇబ్బందిగా కాలువ నుండి కింద బాగాన రోడ్డుపై అడ్డంగా ఎటువంటి వాహనాలు కాని, వస్తువులుకాని పెట్టరాదన్నారు. ప్రతి ఒక్కరు పట్టణంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు సహకరించాలన్నారు. లేని పక్షంలో కేసులునమెదు చేస్తామన్నారు. వ్యాపారస్తులు రోడ్డుపై ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా పోలీసులకు సహకరించాలని కోరారు.

## జోరేపల్లి అక్కమాంభాపురంలో మహిళపై కత్తితో దాడి

**రాపూరు, సెప్టంబరు22ప్రభాతవార్త** మండలంలోని జోరేపల్లి పంచాయితీ పరిధిలోని అక్కమాంబాపురం గ్రామంలో నిమ్మతోట వద్ద స్థలం వివాదంలో ఆదివారం జరిగిన గోడవలో గ్రామానికి చెందిన అనంతమ్మపై గ్రామానికి చెందిన రాగిపాటటి రాఘవయ్య కత్తితో దాడి చేసి గాయపరిచారు. ఇందుకు సంబంధించి రాపూరు ఎస్ఐ యం. వెంకట రాజేష్ మాట్లాడుతూ అక్కమాంబాపురంలో భాదిత మహిళ తన తండ్రితో కలసి పోలం పనులు చేసుకుంటుండగా నిందితుడురాగిపాటి రాఘవయ్య అక్కడికి వచ్చి వారితో గోడవకు దిగి వేముల పెంచలనర్స య్యపై కత్తితో దాడి చేయబోతుండగాపెంచల నర్స య్య కుమార్తె అనంతమ్మ అడ్డు రావడంతో ఆమె చేతిపై కత్తితో దాడి చేయడంతో ఆమెకు తీవ్ర గాయాలయ్యాయన్నారు. ఈ మేరకు భాదితురాలి ఫిర్యాదుతో నిందితుడితో పాటు మరో ఇద్దరిపై కేసు నమొదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## జవహర్ భారతి కళాశాలలో ఉత్సాహంగా ఈతల పోటీలు



**కావలి రూరల్, సెప్టెంబరు 22 ప్రభాతవార్త** డాక్టర్ రామ్‌సెంటర్ ఆధ్వర్యంలో డిఆర్ బాలల దినోత్స వం సందర్భంగా మూడవ రోజు జవహర్ భారతి కళాశాలలోని డిఆర్ స్విమ్మింగ్ ఫూల్‌లో ఈతల పోటీలు ఉత్సాహంగా జరిగాయి. ఈ స్విమ్మింగ్ పోటీలలో కావలి పట్టణం, మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచిన విద్యార్థులను ప్రకటించారు. బాలికల త్రోబాల్ విన్నర్స్‌గా కావలి విశ్వోదయ బాలికల హైస్కూల్, రన్నర్స్‌గా కావలి జెడ్పీ బాలికల హైస్కూలు నిలిచింది. వాలీబాల్ ఫైనల్స్ విన్నర్స్‌గా విశ్వోదయ బాలుర హైస్కూలు, రన్నర్స్‌గా జెడ్పీ బాలుర హైస్కూలు నిలిచింది. ఈ పోటీలను విశ్వోదయ రెక్టార్ దొడ్ల వినయ్‌కుమార్‌రెడ్డి, డాక్టర్ రామ్‌సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహర్‌రెడ్డి, డైరెక్టర్ కె.తాతిరెడ్డి, సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సు డైరెక్టర్ ఆర్.మాల్యాద్రిలు తిలకించి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. జెబి కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పి.ప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఆటల పోటీలకు ఫిజికల్ డైరెక్టర్లు చేవూరు మణికంఠ, బ్రహ్మయ్య, శివ, జగన్నాథం, ఎల్.ఎన్.శిరీషలు సహాయ సహకారాలు అందించారు.

## సంక్షోభంలోను సంక్షేమం అందించిన ఘనత చంద్రబాబుదే



**అనుమసముద్రంపేట, సెప్టెంబ ర్22ప్రభాతవార్త:** రాష్ట్రం సంక్షో భంలో ఉన్న ప్రజలకు సంక్షేమం అందిస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడుకే దక్కుతుందని అలాగే ఆత్మకూరు నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చెందాలంటే రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణ రెడ్డికే సాధ్యమవుతుందని నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ మాజీ చైర్మెన్ మెట్టుకూరు ధనుంజయరెడ్డి , జిల్లా టిడిపి నాయకులు కాటంరెడ్డి రవీంద్రారెడ్డిలు పేర్కొన్నారు. ఆది వారం ఏఎస్‌పేట మండలంలోని హసనాపురంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఆత్మకూరు శాసనసభ్యులు, రాష్ట్ర దేవాదాయ-ధర్మాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి సూచనలతో 'ఇది మంచి ప్రభుత్వం ' కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల టిడిపి కన్వీనర్ అబ్బూరు రమేష్‌నాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మెట్టుకూరు ధనుంజయరెడ్డి , కాటంరెడ్డి రవీంద్రారెడ్డిలు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన ప్రభుత్వం ఏర్పడి 100రోజులు పూర్తయిన సందర్భంగా ఎన్‌డిఎ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ఈనెల 20నుండి 26వ తేదీ వరకు సచివాలయ సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్ళి వివరించాలన్నారు. ఈ ఏడు రోజుల కార్యక్రమంలో భాగంగా మండలంలోని హసనాపురంలో సమావేశం నిర్వహించామన్నారు. తొలుత హసనాపురం గ్రామంలో మండల టిడిపి నాయకులతో కలసి ఇంటింటా తిరిగి ప్రభుత్వ 100రోజుల పాలన గురించి , చేపట్టిన సంక్షేమ ఫలాల గురించి ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను అందజేసి ఇంటి గోడలకు స్టిక్కర్లు తగిలించారు. అనంతరం కేక్‌ను కట్‌చే శుభాకాంక్షలు తెలిపారు. కార్యకర్తలకు, నాయకులకు కేక్ ను పంచిపెట్టారు. ఈ వందరోజుల పాలనలో నిరుద్యోగ యువతకు అండగా నిలబడుతూ మెగా డియస్సీ, పెన్షన్ల ను ఒక్కసారిగా 1000 రూపాయలు పెంచి 4వేలు, 6వేలు రూపాయలు అందించారన్నారు. ధాన్యం కొనుగోలు బకాయిలను చెల్లించి అన్నదాతలను ఆదుకున్నారని, స్థానిక సంస్థలకు నిధులు ఇచ్చి పంచాయతీలకు ప్రాణం పోశారని, పేదల కోసం రాష్ట్ర వ్యాప్తంగా అన్నా క్యాంటీలను పునఃప్రారంభించారన్నారు. ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ రద్దు చేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పించారని, విజయవాడ నగరం వరదలతో విలవిలలాడుతున్నప్పుడు ప్రజలను అన్ని విధాల దగ్గరుండి కాపాడిన వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఆత్మకూరు నియోజ కవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆలోచనలకు అనుగుణంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి సమగ్ర సోమశిల ప్రాజెక్ట్ కొరకు చేస్తున్న కృషి, ఉత్తర , దక్షిణ కాలువల నిర్మాణం అభివృద్ధి గురించి , మండల పరిధిలో ప్రధాన గ్రామీణ రోడ్లు తదితర విషయాలను వివరించారు. ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ అబ్బూరి రమేష్‌నాయుడు, రాజవోలు సొసైటీ మాజీ చైర్మెన్ కాటంరెడ్డి నర్సింహారెడ్డి, మండల సీనియర్ నాయకులు నంది వివేకానందరెడ్డి, పులిమి సుధాకర్‌రెడ్డి, ఏలూరి మాల్యాద్రి నాయుడు , ఏఎస్‌పేట సర్పంచ్ షేక్ జిలానీబాషా, అల్లంపాటి మాధ వరెడ్డి, దేవరాల హజరత్తయ్య, తహసిల్దార్ శ్రీరామకృష్ణ, ఎంపిడిఒ సి.శ్రీనివాసులు, బిజెపి మండల అధ్య క్షుడు చెంచులురెడ్డి, జనసేన మండల అధ్యక్షుడు సయ్యద్ అక్బర్‌బాషా, మండలంలోని సర్పంచ్‌లు, ఎం పిటిసి సభ్యులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్‌కు స్టీల్ గ్లాసులు బహుకరణ



**కందుకూరు, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త** కందకూరు కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు అయిన సందర్భంగా కందుకూరు అన్న క్యాంటీన్‌కు బెల్లం రామ్‌మోహన్‌లాల్ కందుకూరు అన్న క్యాంటీన్‌కు 50 స్టీల్ గ్లాసులు బహుకరించారు. అన్నా క్యాంటీన్ సిబ్బంది వారిని అభినందించారు.

